క్లుప్తంగా...

ఉచిత వైద్య శిబిరానికి స్పందన



మల్లాపూర్: మల్లాపూర్ అన్నపూర్ణ కాలనీలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ కిరణ్, పీఎస్ఎన్ చౌదరి, భానుచందర్‌రెడ్డి, కటార్ల శేఖర్‌బాబు, మోబీస్, జంగయ్య, రాంరెడ్డి, ఆంజానేయ, ప్రసాద్, శశికాంత్, శ్రీరాం జాదవ్, చంద్రారెడ్డి, మల్లారెడ్డి సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం



హబ్సిగూడ: సీఎం సహాయనిధి నిరుపేదల పాలిట వరంలాంటిదని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన పలువురు సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు గురువారం ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి చేతులమీదుగా చెక్కులను అందజేశారు. బీఆర్‌ఎస్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, గరిక సుధాకర్, నందికంటి శివ, ప్రదీప్‌రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తా

కుషాయిగూడ: చాలాకాలంగా డ్రైనేజీ సమస్యతో సతమతమవుతున్న చర్లపల్లి డివిజన్ పరిధిలోని రెడ్డికాలనీ, భగవాన్‌కాలనీ, శ్రీకృష్ణానగర్ కాలనీల డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతానని బీఆర్‌ఎస్ ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు ఆయన గురువారం ఆయా కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారి కాలనీల సమస్యలను బీఎల్‌ఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా డ్రైనేజీ సమస్యతోనే సతమతం అవుతున్నట్లు వారు ఆయనకు తెలపడంతో ఆయన స్పందించారు. తనపై విశ్వాసంతో గెలిపించి అభివృద్ధికి బాటలు వేసుకోవాలన్నారు. కేవలం సేవ చేయాలనే సంకల్పంతోనే రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు దామోదర్‌రెడ్డి, మల్లేష్, రాంచంద్రారెడ్డి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలి



కేసీసీ సాధారణ సర్వసభ్య సమావేశం

కాప్రా: కాప్రా కాలనీస్ కో–ఆర్డినేషన్ సాధారణ సర్వసభ్య సమావేశం గురువారం ఆదిత్యనగర్ కమ్యూనిటీ హాల్‌లో జరిగింది. కాప్రా సర్కిల్‌లోని దాదాపు 40 కాలనీల అధ్యక్ష కార్యదర్శులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. కాప్రా కాలనీల్లో మెరుగైన వసతుల కల్పనకు రాజకీయ పార్టీల కతీతంగా తమ వేదిక కృషి చేస్తుందని, స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధుల సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కాప్రా కాలనీల కో–ఆర్డినేషన్ వేదిక స్థానికంగా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య స్వచ్ఛంద వారధిగా పనిచేస్తుందని, ఇప్పటికే ఆయా సమస్యల సాధనకు తమ వేదిక ఎంతగానో కృషి చేస్తోందన్నారు. ఎస్.సంజీవరెడ్డి, తుమ్మల మధుకర్‌రెడ్డి, రామాచార్యులు, లక్ష్మీనారాయణ, జయరామ్, తిరుపతిరెడ్డి, సిమ్మయ్య, రామకృష్ణారెడ్డి, సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్, ప్రసాద్, ఎస్పాల్‌గౌడ్, రామచంద్రారెడ్డి, సాంబశివారెడ్డి, సురేష్, సుఖేందర్‌రెడ్డి, రాజేశ్వర్‌రావు, సుబ్రహ్మణ్యం, మల్లారెడ్డి, పెంటారెడ్డి, సత్యనారాయణ, పాపిరెడ్డి, ఆనందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాఘవేంద్ర రాథోడ్ దుస్తుల ప్రదర్శన నేటి నుంచి

సాక్షి, సిటీబ్యూరో: జోధ్‌పురి సూట్స్‌కు పేరొందిన రాజస్థాన్‌కు చెందిన ప్రముఖ బాలీవుడ్ సెలబ్రిటీ డిజైనర్ రాఘవేంద్ర రాథోడ్ 'ఫెస్టివ్ రెగాలియా' దుస్తుల ప్రదర్శన నగరంలో ఏర్పాటు కానుంది. ఈ విషయాన్ని బ్రాండ్ ప్రతినిధులు తెలిపారు. ఈ నెల 13 నుంచి 15 వరకు తమ షోరూమ్‌లో నిర్వహించే ప్రదర్శనలో పేరొందిన ఫ్యాబ్రిక్స్, చేతితో తయారు చేసిన వస్త్రాలు, యాక్ససరీలు ఉంటాయన్నారు. రాఘవేంద్ర రాథోడ్ జోధ్‌పూర్ ఐకానిక్ బంద్ గాలా జాకెట్ ప్రదర్శనలో హైలెట్‌గా నిలవనుందన్నారు.

కేసీఆర్ మూడోసారి సీఎం కావడం ఖాయం



మర్రి రాజశేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న మహిళలు, చిత్రంలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి



మర్రి రాజశేఖర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేతలు

మల్కాజిగిరి బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి

అల్వాల్: సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అన్ని వర్గాల ప్రజలు బీఆర్‌ఎస్ వైపు మొగ్గు చూపుతున్నారని మల్కాజిగిరి బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం అల్వాల్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆయన సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాసంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయని ఆయన అన్నారు. అనంతరం పలువురు మహిళలు బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు నేమూరి శ్రీధర్‌గౌడ్, మల్లేష్‌గౌడ్, కన్నా, చంద్రశేఖర్, ప్రేమ్‌కుమార్, సతీష్, మాధవి, నందిని, అమిత, కాలనీ వాసులు మహేందర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, విశ్వనాథం, మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ శ్రేణులు

మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని ఏకలవ్య గోపాల్‌నగర్ కాలనీలో పలువురు కాంగ్రెస్ నాయకులు మల్కాజిగిరి బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, విజయ్, ఆనంద్‌రావు, నర్సింగ్ యాదవ్, వినోద్, పూర్ణచందర్, అనిల్, సంతోష్‌కుమార్, మదన్, సాయికుమార్, మనోజ్, ఉపేందర్ ఉన్నారు.

కేటీఆర్‌ను కలిసిన జేఏసీ వెంకన్న



మల్కాజిగిరి: మల్కాజిగిరికి చెందిన ఉద్యమకారుడు జేఏసీ వెంకన్న మల్కాజిగిరి పార్లమెంట్ టీఆర్‌ఎస్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డితో పాటు మంత్రి కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. వెంకన్న మాట్లాడుతూ ఉద్యమ సమయంలో కీలకంగా పనిచేసిన వారందరూ పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి



అల్వాల్: కూకట్‌పల్లి జోన్ వైద్యాధికారిగా డాక్టర్ రామ్‌కుమార్ ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. అల్వాల్ పట్టణ ఆస్పత్రిని గురువారం ఆయన సందర్శించారు. మొదటిసారిగా విచ్చేసిన ఆయనను ఘనంగా సత్కరించారు. రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. పేదలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని సూచించారు. సక్రమంగా విధులు నిర్వర్తిస్తున్న వైద్యులను అభినందించారు. వైద్యాధికారి డాక్టర్ ప్రసన్నలక్ష్మీ, డాక్టర్ శైలజ, డాక్టర్ అనగ్‌రాము, వీరయ్య, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాలకు మినహాయింపు ఇవ్వాలి

మల్కాజిగిరి: రైల్వే పరిధిలో ఉన్న దేవాలయాలు వాటి స్థలాలకు మినహాయింపు ఇవ్వాలని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ దక్షిణ మధ్య రైల్వే జీఎం లోకేష్ వైష్ణవ్‌కు వినతిపత్రం అందజేశారు. మౌలాలి రైల్వే క్వార్టర్స్‌లో అయ్యప్ప దేవాలయం ప్రాంగణంలో ఉన్న షెడ్డును ఆర్పీఎఫ్ సిబ్బంది కూల్చివేశారన్నారు. దశాబ్దాలుగా ఎవరికీ ఇబ్బంది లేకుండా ఉన్న షెడ్డు పునఃనిర్మించుకోవడానికి అనుమతి ఇవ్వాలన్నారు. మల్కాజిగిరి సర్దార్ పటేల్‌నగర్ ప్రాంతంలో ఉన్న సాయిబాబా దేవాలయానికి కూడా మినహాయింపు ఇవ్వాలని కోరామని, జీఎం స్వయంగా పరిశీలించి న్యాయం చేస్తామని చెప్పారన్నారు. జీఎంను కలిసిన వారిలో నాగరాజు, దాసస్, లక్ష్మణ్, రామక్రిష్ణ తదితరులు ఉన్నారు.



జీఎంను కలిసిన కార్పొరేటర్ శ్రవణ్

లక్ష్మణ్‌కు ఘన నివాళి



బోడుప్పల్: సమాజహితం కోరుతూ ఆదర్శ భావాలతో కూడిన సేవలు అందించాలని రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ వైస్ చైర్మన్ దీటి మల్లయ్య అన్నారు. బోడుప్పల్ గంగపుత్ర సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పాక వెంకట లక్ష్మణ్ 16వ వర్ధంతిలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ చేసిన సేవలను కొనియాడారు. 20వ డివిజన్ కార్పొరేటర్ జడిగె మహేందర్ యాదవ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు తోటకూర చందర్‌యాదవ్, దేవరకొండ వీరాచారి, సంఘం ప్రతినిధులు ఇటికల సతీష్, అశోక్, బోడుప్పల్ గంగపుత్ర సంఘం అధ్యక్షుడు పాక మధుసూదన్, ప్రధాన కార్యదర్శి బంగారి కుమార స్వామి పాల్గొన్నారు.

విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించాలి



అకడమిక్ హైట్స్ కార్యక్రమంలో సైదులు

బోడుప్పల్: విద్యార్థులను చదువుతోపాటు క్రీడల్లో ప్రోత్సహించాలని మేడిపల్లి ఇన్‌స్పెక్టర్ సైదులు అన్నారు. జాతీయ స్థాయిలో జరిగిన మెగా కాంపిటేషన్ పోటీల్లో బోడుప్పల్ అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఘన విజయం సాధించడంతో పాటు ఛాంపియన్‌షిప్ గెలుచుకున్నారు. గురువారం స్కూల్‌లో ఏర్పాటు చేసిన సర్టిఫికేట్ల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల కఠోర సాధన, కృషి వల్లే ఈ విజయం సాధించారన్నారు. కేవలం క్రీడలకే కాకుండా ఫైన్‌ఆర్ట్స్, లిటరేచర్ విభాగాల్లో పాల్గొన్న విద్యార్థులు పతకాలు సాధించడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, డైరెక్టర్ కౌశిక్‌రెడ్డి, ప్రిన్సిపాల్ నళినిజయ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్‌ఎఫ్‌సీలో కాంట్రాక్టు కార్మికుడి ఆత్మహత్య

కుషాయిగూడ: కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ ఎన్‌ఎఫ్‌సీలో కాంట్రాక్టు కార్మికుడు ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన ఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్ వివరాల ప్రకారం.. మల్లాపూర్, అశోక్‌నగర్‌కు చెందిన కె.ప్రశాంత్(30) కార్పెంటర్. బుధవారం ఎన్‌ఎఫ్‌సీకి వెళ్లిన ప్రశాంత్ రాత్రి వరకు ఇంటికి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. స్థానికుల సమాచారంతో ఎన్‌ఎఫ్‌సీలోని ఓ షెడ్‌లో ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలిపారు. మృతుడు ఆర్థిక ఇబ్బందుల కారణంగా మద్యానికి బానిసై ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు.

స్కూళ్లలో..బతుకమ్మ సంబరాలు



ఈసీఐఎల్‌లోని రవీంద్ర భారతి పాఠశాలలో బతుకమ్మ సంబరాల్లో విద్యార్థులు



వెంకటాపురం ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ వేడుకల్లో కార్పొరేటర్ సబితకిషోర్

కుషాయిగూడ: ఈసీఐఎల్‌లోని రవీంద్రభారతి పాఠశాలలో గురువారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాఠశాలకు హాజరుకావడంతో పండగ వాతావరణం నెలకొంది. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చిన విద్యార్థినులు ఆటపాటలతో సందడి చేశారు. స్కూల్ ప్రిన్సిపల్ లలిత బతుకమ్మ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. పాఠశాల డీన్ శ్రీదేవి, డివిజనల్ ఇన్‌చార్జి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో..

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రవీంద్ర భారతి పాఠశాలలో గురువారం బతుకమ్మ, దసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. పండగల ప్రాముఖ్యత విద్యార్థులకు తెలియజేసేందుకే ఇలాంటి కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

బతుకమ్మ సంబరాలు


అల్వాల్: వెంకటాపురంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం బతుకమ్మ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు బతుకమ్మ పాటలు పాడుతూ ఆడుతూ సందడి చేశారు. స్థానిక కార్పొరేటర్ సబిత కిషోర్ హాజరై బతుకమ్మ వేడుకలను తిలకించారు.

రెయిన్‌బో పాఠశాలలో..


మౌలాలి: మౌలాలి డివిజన్ ఎంజే కాలనీలోని రెయిన్‌బో పాఠశాలలో గురువారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు హాజరై బతుకమ్మ ప్రాముఖ్యతను వివరించారు. పాఠశాల ప్రిన్సిపల్ గౌసియాఖాన్, కాలనీవాసులు ప్రవీణ్‌అలాగనిగౌడ్, లోహిత్‌రెడ్డి, చుంకు శ్రీనివాస్, మంద భాస్కర్, చందు తదితరులు పాల్గొన్నారు.

లోటస్ ల్యాప్ స్కూల్‌లో..


బోడుప్పల్: బోడుప్పల్ లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్‌లో గురువారం బతుకమ్మ వేడుకలను వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల చైర్మన్ కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి హాజరయ్యారు. విద్యార్థులు బతుకమ్మలను తయారు చేసి వాటిని స్కూల్ ఆవరణలో ఉంచి బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పీర్జాదిగూడలోని రవీంద్ర భారతి స్కూల్లో బతుకమ్మ సంబురాలు



రెయిన్‌బో పాఠశాలలో..



లోటస్ ల్యాప్‌లో కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి

జంగ్ 2023 తెలంగాణ

కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటా

ఉప్పల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి



ఏఎస్‌రావునగర్‌లో ఎమ్మెల్యే అభ్యర్థి బండారి రాజిరెడ్డి, మాజీ కార్పొరేటర్ పావనీరెడ్డి, నాయకులు



హెచ్‌బీ కాలనీలో మాట్లాడుతున్న గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్

కాప్రా: ఉప్పల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపు కోసం కృషి చేస్తానని ఏఎస్‌రావునగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పజ్జూరీ పావనీమణిపాల్‌రెడ్డి అన్నారు. గురువారం ఏఎస్‌రావునగర్‌లోని తన నివాసంలో బీఆర్‌ఎస్ డివిజన్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పావనీరెడ్డి మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్‌నే నమ్ముకుని పనిచేస్తున్నానని, పార్టీని వీడే ప్రసక్తే లేదన్నారు. లక్ష్మారెడ్డికి తన పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. అనంతరం బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి, తన గెలుపుకు కృషి చేయాలని ఆయన అభ్యర్థించారు. కార్యకర్తలను తన కంటి రెప్పలా చూసుకుంటానన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉచ్చిడి మోహన్‌రెడ్డి, తాడూరి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, నాయకులు బాలరాజు, నీలంరెడ్డి, రాజేందర్‌రెడ్డి, వంజరి ప్రవీణ్, మల్లేష్ వంశరాజ్, సురేంద్రరావు, బాలనర్సింహ, రాజు, యాకయ్య, రాజిరెడ్డి, సురేందర్‌చారి, నాగేశ్వర్‌రెడ్డి, నర్సింహ, గోవర్ధన్, జనార్ధన్, గోవర్ధనచారి, సదానందచారి, బాలరాజు, చిన్నారావు, సాయికిరణ్, మహిళా నాయకురాలు మణెమ్మ, రజితరెడ్డి, రాజేశ్వరి, యశోద తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి చేసిన వారికి తగిన గుర్తింపు

కుషాయిగూడ: ఉప్పల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి విజయం కోసం సమష్టిగా కృషి చేయాలని మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ కార్పొరేటర్ ప్రభుదాస్ పిలుపునిచ్చారు. హెచ్‌బీకాలనీలో డివిజన్ పార్టీ అధ్యక్షుడు గుండారపు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం డివిజన్ పార్టీ సమావేశాన్ని నిర్వహించారు. పార్టీ కోసం కష్టపడి చేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు గుమ్మడి జంపాల్‌రెడ్డి, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

రామంతాపూర్: తెలంగాణ భవన్‌లో గురువారం బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో ఉప్పల్ ఎమ్మెల్యే బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో రామంతాపూర్‌కు చెందిన మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు పాయసం గోపాల్‌తో పాటు యాదగిరి, ప్రవీణ్, నర్సింగ్, చందర్‌రెడ్డి, రాజు, బాలు, శివకుమార్, మల్లేష్ తదితరులు బీఆర్‌ఎస్‌లో చేరారు.

తీరు మార్చుకోకపోతే పార్టీకి నష్టం

● బీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తీరు మార్చుకోవాలి ● కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోల్కం వెంకటేష్

మల్కాజిగిరి: మల్కాజిగిరి బి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్‌యాదవ్ తీరు మార్చుకోకపోతే పార్టీకి నష్టం జరుగుతుందని సీనియర్ నాయకుడు పోల్కం వెంకటేష్ అన్నారు. మల్కాజిగిరిలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షుడిగా వెంకటేష్‌యాదవ్ సీనియర్లకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదన్నారు. పార్టీలో చేరిన ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుకు వారే కాంగ్రెస్ పార్టీ అన్నట్లుగా వ్యవహరిస్తూ సీనియర్లను దూరం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీనియర్ల కృషి వల్లనే బి బ్లాక్ అధ్యక్షుడి పదవి వచ్చిందన్నారు. ఇప్పటికే పలువురు సీనియర్లు పార్టీని వీడారని ఇక ముందైనా అధిష్టానం, ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సీనియర్లను గుర్తించి వారికి సముచిత గౌరవం ఇస్తే పార్టీ గెలుపునకు కృషి చేస్తామన్నారు. సమావేశంలో నర్సింగరావు ముదిరాజ్, వీరేశ్‌యాదవ్, నాగేష్, రవి, అవినాష్, రేఖ, హేమలత తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ నాయకులు సమావేశం

తండ్రి కోసం తనయుడు ప్రచారంలో..



నాచారంలో నాగమ్మను ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటున్న బండారి అఖిల్‌రెడ్డి

మల్లాపూర్: తన తండ్రికి ఓటు వేయాలని కోరుతూ ఉప్పల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి తనయుడు బండారి అఖిల్‌రెడ్డి గురువారం నాచారం ఎర్రకుంట, శ్రీరాంనగర్, గాంధీనగర్ కాలనీలో ఇంటింటికీ తిరిగారు. అనంతరం బీఆర్‌ఎస్ నేత ఐలేని మహేష్ తల్లి నాగమ్మ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బీఆర్‌ఎస్ గ్రేటర్ నాయకులు సాయిజెన్‌శేఖర్, మేకల ముత్యంరెడ్డి, కోరపాక అంజి, రాంచందర్, విఠల్ యాదవ్, దాసరి కర్ణ, నరసింహ, బొడ్డు శివ, రాజు తదితరులు పాల్గొన్నారు.

మద్యం, నగదు రవాణాపై నిఘా పెట్టాలి

ఉప్పల్: సగటు ఓటరు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు కృషి చేస్తున్నట్లు ఉప్పల్ రిటర్నింగ్ అధికారి అభిషేక్ అగస్త్యా అన్నారు. ఈ మేరకు బుధవారం ఉప్పల్ ఎన్నికల కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మల్కాజిగిరి రిటర్నింగ్ అధికారి ఎస్.రవికుమార్‌తో కలిసి సర్వేలెన్స్ టీంలను ఏర్పాటు చేశారు. వీటితోపాటు పోలీస్ పికెటింగ్ ప్రాంతాలను గుర్తించారు. ఉప్పల్, మల్కాజిగిరి నియోజకవర్గాల పరిధిలో ఏర్పాటు చేసే పోలీస్ పికెటింగ్‌ల స్థలాలను ఖరారు చేశారు. మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని నేరేడ్‌మెట్ చౌరస్తా, కుషాయిగూడ బస్ డిపో వద్ద, ఉప్పల్ అసెంబ్లీ పరిధిలోని హైటెన్షన్ లేన్ రోడ్డు చివరలో.., డిఫెన్స్ కాలనీ వద్ద, జెడ్‌టీసీ వద్ద పోలీస్ పికెటింగ్‌లను ఏర్పాటు చేయాల్సిందిగా సూచించారు.



ఎన్నికల అధికారులకు సూచనలు ఇస్తున్న ఉప్పల్ ఆర్‌వో అగస్త్యా

తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్



గడప గడప కార్యక్రమంలో వజ్రేష్‌యాదవ్

బోడుప్పల్: తెలంగాణ ప్రజలు, అమరవీరుల ఆకాంక్షలకు అనుగుణంగా, తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్ అన్నారు. కాంగ్రెస్ బోడుప్పల్ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో గురువారం 1, 2, 3, 15 డివిజన్‌ల్లో నిర్వహించిన గడప గడపకూ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పథకంపై ప్రజల్లో స్పందన లభిస్తోందన్నారు. పార్టీని గెలిపిస్తే అన్ని వర్గాల ప్రజలు, మహిళలు, యువకులు సంక్షేమానికి పథకాలు రూపొందించి అమలు చేస్తామన్నారు. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త సుశాంత్‌గౌడ్, బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్, కార్పొరేటర్లు కొత్త దుర్గమ్మ, బొమ్మక్ కళ్యాణ్‌కుమార్, తోటకూర అజయ్‌యాదవ్, బోడుప్పల్ ప్రధాన కార్యదర్శులు కొత్త ప్రభాకర్‌గౌడ్, విశ్వంగుప్తా, నేతలు బొమ్మక్ రమేష్‌కుర్రి శివశంకర్, ఆకుతోట గీతారెడ్డి, హరినాథ్‌రెడ్డి పాల్గొన్నారు.